క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

మునగాల : మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ విద్యార్థులకు కామర్స్ సబ్జెక్ట్ బోధించుటకు అధ్యాపకుడు, 9వ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రం బోధించేందుకు ఉపాధ్యాయుడు కావాల్సి ఉందని, అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. అభ్యర్థులు ఎంకాం, బీఈడీ చేసి ఉండాలని తెలిపారు. దరఖాస్తు చేరుకున్న అభ్యర్థులకు ఈనెల 19, 20 తేదీల్లో పాఠశాలలో డెమో క్లాసులు నిర్వహించి వెంటనే ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.

గోదాదేవికి పల్లకీసేవ



పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనం, గోదాదేవికి పంచామృతాలతో అభిషేకం, గోత్రనామార్చన, సేవాకాలం, ఆరగింపు, అష్టోత్తర శతనామావళి, గోదాదేవికి పల్లకీ సేవ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ఈఓ లక్ష్మణరావు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రాధాన్యం ఇవ్వాలని వినతి



ఆర్డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలో రోడ్లపై, కాలువ, చెరువు కట్టలపై ఇళ్లు తొలగించిన వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఫణిగిరి గుట్ట ఇండ్ల సాధన కమిటీ నాయకుడు యల్కా సోమయ్య కోరారు. ఈమేరకు బుధవారం హుజూర్‌నగర్‌లో ఆర్డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు 11 ఏళ్లుగా పట్టణంలో సొంత గూటి కోసం నిరీక్షిస్తున్న పేదలకు ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విశాల, వెంకన్న, సైదులు, నాగరాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మదర్సా పిల్లలకు దుస్తులు పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న హుస్సేన్ కలీమ్

నేరేడుచర్ల : పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో గల మసీదులో మదర్సా పిల్లలకు బుధవారం బీఆర్ఎస్, ముస్లిం మైనార్టీ నాయకుడు హుస్సేన్ కలీమ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాపోలు నవీన్‌కుమార్, రజాక్ మునవర్‌ఖాజా, జానీ, నిసార్, ఇస్మాయిల్, షర్ఫుద్దీన్ తదితరులు ఉన్నారు.

పోటు శ్రీనివాసరావు ఆశయ సాధనకు కృషిచేయాలి



శ్రీనివాసరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మునగాల : సీపీఎం సీనియర్ నాయకుడు పోటు శ్రీనివాసరావు ఆశయ సాధనకు పార్టీ కార్యకర్తలు కృషిచేయాలని పార్టీ మండల కమిటీ సభ్యుడు నందిగామ సైదులు కోరారు. మండలంలోని కొక్కిరేణి గ్రామంలో శ్రీనివాసరావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీనివాసరావు మృతి పార్టీకి తీరని లోటన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రావులపెంట వెంకన్న, రావులపెంట బ్రహ్మం, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు వట్టెపు చినసైదులు, ఇంటూరి హుస్సేన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ములకలపల్లి సైదులు, రైతు సంఘం నాయకులు నాగలింగం, శ్రీను, అక్తర్‌పాషా, సాయి పాల్గొన్నారు.

సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి

హుజూర్‌నగర్ : ఎత్తిపోతల పథకాల్లో పనిచేస్తున్న పంప్ ఆపరేటర్లు, వాచ్ మెన్, లస్కర్లను రెగ్యులరైజ్ చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎం.చందర్‌రావు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రాఖీ, ఉదయ్, ఉమేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

పొగమంచులో లైట్లతో ప్రయాణించాలి

అధిక చలికి జాగ్రత్తలు ఇవీ..

- జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్‌రెడ్డి సూచన



సూర్యాపేట టౌన్ : జిల్లాలో రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతుండడంతో జనాలు అల్లాడిపోతున్నారు. రాత్రిపూట చల్లటి గాలులు వీస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చలి తీవ్రత మరింత పెరుగుతున్నందున వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలని, పొగమంచులో లైట్లతో ప్రయాణించాలని నిపుణులు చెబుతున్నారు.

- అత్యవసర ప్రయాణమయితే తగిన జాగ్రత్తలు పాటించాలి.
- ఈ సీజన్‌లో చలితో పాటు మంచు ప్రభావం ఎక్కువ.
- ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితి ఉంటుంది. కాబట్టి ఫాగింగ్ లైట్లు వేసుకోవాలి.
- ఇండికేటర్లను ఉపయోగించాలి.
- కారుకు ఖచ్చితంగా వైపర్ ఉందా లేదా చూసుకోవాలి.
- ద్విచక్రవాహనదారులు తమ బైక్‌కు టైర్లు గ్రిప్స్ ఉండేలా చూసుకోవాలి.
- వాహనదారులు మంచు వచ్చే సమయంలో నెమ్మదిగా వెళ్లడం ఉత్తమం.
- కారులో వెళ్లేవారు లైట్లను ఆన్ చేసి ప్రయాణించాలి.
- కార్లలో వెళ్లే వారు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలి.
- ద్విచక్ర వాహనదారులు ఇండికేటర్ లైట్లు, హెడ్ లైట్లను ఆన్‌లో ఉంచుకుని ప్రయాణం చేయాలి.



- సురేష్‌రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి, సూర్యాపేట

కంప్యూటర్లను జాగ్రత్తగా వాడుకోవాలి

- కంప్యూటర్ టెక్నీషియన్ ఆనంద్ సలహా



భానుపురి (సూర్యాపేట) : జిల్లాలో చలి తీవ్రత పెరుగుతోంది. చలికాలంలో తేమ శాతం ఎక్కువగా ఉండడంతో కంప్యూటర్లు త్వరగా పాడయ్యే అవకాశం ఉంటుంది. చలికాలంలో కంప్యూటర్లను ఏవిధంగా వినియోగించాలనే దానిపై నిపుణుల సూచనలు..

- చలి కాలంలో కంప్యూటర్, టీవీలు, సెల్‌ఫోన్లు జాగ్రత్తగా వినియోగించాలి.
- ఎలక్ట్రానిక్ పరికరాలు అతి వేడికి, అతి చల్లదనానికి ప్రమాదకరంగా మారుతాయి. అతి వేడితో, అతి చల్లదనం దగ్గర మదర్ బోర్డులోని కాంపోనెంట్స్ ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ వర్కింగ్ ప్రాసెస్ ప్రాపర్‌గా ఉండదు.
- అతి చల్లదనంతో ప్రధానంగా ఎలక్ట్రానిక్ పరికరాలు ఇంటర్నల్ కాంపోనెంట్స్ వర్కింగ్ కండిషన్ కోల్పోతాయి. మదర్ బోర్డులో ఉండే డేటా పోయే అవకాశం ఉంది.
- శీతాకాలంలో కంప్యూటర్స్‌ను రెగ్యులర్‌గా వాడడం కాని, గది ఉష్ణోగ్రతకు దగ్గర్లో ఉండే ప్రదేశాల్లో ఉంచడం మంచిది.



ఆనంద్

దుమ్ముతో ఇబ్బంది.. అధికారుల పట్టింపేదీ

మునగాల : మండల కేంద్రంలోని జాతీయ రహదారి నుంచి గణపవరం వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డుపై దుమ్ము లేస్తోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రూ.10 కోట్ల వ్యయంతో ఈ రోడ్డు నిర్మిస్తున్నారు. మండల కేంద్రంలో సుమారు 700 మీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ గత పది రోజుల క్రితం రోడ్డును తవ్వి కంకర పరిచి వదిలేశారు. దీంతో ఈ రహదారిపై వందలాది వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తుండడంతో దుమ్ము విపరీతంగా వస్తుండడంతో రహదారి పక్కన ఉన్న వ్యాపారస్తులు, ఇళ్ల యజమానులు నరకం అనుభవిస్తున్నారు. ఈ విషయంపై పది రోజుల క్రితం పలువురు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో రెండు రోజులు రోడ్డుపై నీళ్లు చల్లించిన కాంట్రాక్టర్ ఆ తర్వాత నిలిపివేశాడు. దీంతో ప్రజలు దుమ్మును తట్టుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో భాగంగా తారురోడ్డు వేసేంతవరకు రోజు రెండుపూటల నీళ్లు చల్లించాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేనియెడల రోడ్డుపై ధర్నా చేపడతామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పుల జానకిరెడ్డి, చింతకాయల నాగరాజు హెచ్చరించారు. ఈ విషయమై గ్రామపంచాయతీ ఇన్‌చార్జ్‌గా విధులు నిర్వర్తిస్తున్న స్థానిక తహసీల్దార్ వి.ఆంజనేయులు చొరవ చూపి రోడ్డుపై నీళ్లు చల్లించే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు.



వాహనాల రద్దీతో దుమ్ము లేస్తున్న గణపవరం రోడ్డు

అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు

- అడిషనల్ డీఆర్‌డీఓ శిరీష

హుజూర్‌నగర్‌రూరల్ : ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని అడిషనల్ డీఆర్‌డీఓ శిరీష అన్నారు. హుజూర్‌నగర్ మండలంలో 2023– 2024లో చేపట్టిన ఉపాధి హామీ పనులకు సంబంధించి 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడారు. మండలంలోని ఆయా గ్రామాలలో కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు చేయించిన ఉపాధి హామీ పనుల్లో కొలతల్లో తేడాలు, ఎంబీలలో తేడాలు, రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో పాటు చేయని పనులను చేసినట్లు చూపించినట్లు గుర్తించినట్లు ఆమె తెలిపారు. దీంతో మఠ్రిగూడెం గ్రామానికి రికవరీ రూ.1114, జరిమానా రూ.2 వేలు, అమరవరం గ్రామానికి జరిమానా రూ.వేయి, రికవరీ రూ.4964, బూరుగడ్డకు జరిమానా రూ.3 వేలు, గోపాలపురం జరిమానా రూ.5 వేలు, వేపల సింగారం జరిమానా రూ.5 వేలు, రికవరీ రూ.10717, లింగగిరికి జరిమానా రూ. వేయి, రికవరీ రూ.1182, కరక్కాయలగూడెం గ్రామానికి జరిమానా రూ.2 వేలు అంజలిపురం గ్రామానికి జరిమానా రూ.2 వేలు, శ్రీనివాసపురం గ్రామానికి జరిమానా రూ.6 వేలు, రికవరీ రూ.340, సీతారాంపురం జరిమానా రూ.వేయి, రికవరీ రూ.578, లక్కవరం రికవరీ రూ. 342 మొత్తం కలిసి జరిమానాలు రూ.28000, రికవరీ రూ.19237లను కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి వసూలు చేయాలని ఎంపీడీఓను ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లావణ్య, అంబుడ్స్‌మెన్ లచ్చిరాంనాయక్, ఏపీఓ లింగారెడ్డి, ఏపీఎం, ఆశారాణి, ఏపీఓ శైలజ, టీఏ అరుణ, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్‌డీఓ శిరీష

సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



కోదాడ : రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో తేజ స్కూల్ నిర్వాహకులు



నడిగూడెం : రాష్ట్ర స్థాయికి ఎంపికైన నందిని, రోహిత్

కోదాడ : సూర్యాపేటలో నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో బాలికల విభాగంలో కోదాడకు చెందిన తేజ విద్యాలయం విద్యార్థులు ఏడుగురు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలకు చెందిన తపస్వీ, జానవి, సింధు, ప్రణవి, గ్నాత్రజ్ఞ, యజ్ఞశ్రీ, భార్గవి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సోమిరెడ్డి, ప్రిన్సిపాల్ రమాదేవి ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్ర స్థాయికి నడిగూడెం విద్యార్థులు..

నడిగూడెం : సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో నడిగూడెం గురుకుల పాఠశాలకు చెందిన నార్సింగ్ నందిని కబడ్డీలో, నడిగూడెంకు చెందిన నాగవరపు రోహిత్ బ్యాడ్మింటన్‌లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్థానికులు అభినందించారు.

300 మందికి వైద్య పరీక్షలు



వైద్య శిబిరంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్

నేరేడుచర్ల : పట్టణంలోని బెనర్జీ ఆసుపత్రిలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ బచ్చలకూరి ప్రకాశ్ ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణుడు రాపోలు కరుణాకర్, ఆర్థోపెడిక్ వైద్య నిపుణుడు కిరణ్‌వర్మ, ఉద్దరాజు ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. 300 మందికి టుడీ ఈకో, ఈసీజీ, రక్త పరీక్షలు, బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురిగి సైదులు, ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, వైద్యాధికారిని డాక్టర్ నాగిని, డాక్టర్ పోలవరపు బెనర్జీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, చల్లా ప్రభాకర్‌రెడ్డి, బట్టు మధు, సత్యనారాయణరెడ్డి, క్రాంతికుమార్, శ్రీనివాస్, సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా ఏహెచ్‌ఆర్ ఫౌండేషన్

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : పేద విద్యార్థులకు ఏహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అప్పిరెడ్డి, వెంకట్ అన్నపురెడ్డి అన్నారు. బుధవారం చింతలపాలెం మండలంలోని దొండపాడులో ఏహెచ్‌ఆర్ ఫౌండేషన్ 13వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 55 మంది పేద విద్యార్థుల ఫీజుల కోసం రూ 4.25 లక్షల విలువ గల చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏహెచ్‌ఆర్ ఫౌండేషన్ ద్వారా గత 13 ఏళ్లుగా విద్యార్థులకు, వివిధ వర్గాల వారికి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, వ్యక్తిత్వ వికాస నిపుణుడు సీహెచ్.రాజశేఖర్, మాజీ ఎంపీపీ కె.వెంకటరెడ్డి, నాయకులు నరాల కొండారెడ్డి, మధిర సత్యనారాయణరెడ్డి, అన్నపురెడ్డి లక్ష్మారెడ్డి, బొబ్బ కోటిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు పద్మవెంకటరంగారెడ్డి, వెంకటరత్నం గోవిందరెడ్డి, డీడీ రామయ్య, నాయకులు గోపిరెడ్డి పుల్లారెడ్డి, కొండా వీరారెడ్డి, మెట్టు వెంకట్రామిరెడ్డి, పల్లెర్ల శ్రీనివాసరెడ్డి, కార్తీక్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఏహెచ్‌ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు

ఆరోగ్య తెలంగాణ దిశగా అడుగులు వేయాలి

పాలకవీడు : ఆరోగ్య తెలంగాణ దిశగా ప్రతిఒక్కరూ అడుగులు వేయాలని మండలంలోని డెక్కన్ సిమెంట్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాసరాజు అన్నారు. బుధవారం పరిశ్రమ సమీపంలో గల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. మిర్యాలగూడెం పట్టణానికి చెందిన బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులచే ఆరు గ్రామాలకు చెందిన సుమారు 300 మందికి వైద్య పరీక్షలు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎముకలు, కంటి, దంత, స్త్రీలకు సంబంధించిన వైద్య పరీక్షలు చేసినట్లు ఆయన పేర్కొన్నారకు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం, సిమెంట్ పరిశ్రమ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పాలకవీడు : వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

ధ్యానంపై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని కోటేశ్వరరావుకు చెందిన బృందావనంలో డిసెంబర్ 20, 21, 22 తేదీల్లో ఉదయం 6 గంటలకు హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో ధ్యానంపై ఉచిత శిక్షణ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం 6 గంటలకు ఇక్కడే ధ్యానం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9848185272, 8328250877, 984860291 నంబర్లను సంప్రదించాలని వారు పేర్కొన్నారు.

ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయాలి

కోదాడరూరల్ : ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చింత బాబుమాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెటి లక్ష్మణ్‌మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 14 నుంచి కోదాడ నియోజకవర్గంలో చేపట్టిన మాదిగల చైతన్య బైక్ ర్యాలీ ముగింపు సమావేశం బుధవారం కోదాడ పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. వర్గీకరణ చేపట్టిన తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణపై చర్చించి అమలు చేయాలన్నారు. లేని పక్షంలో మరో ఉద్యమానికి సిద్ధం కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. జనవరి 19న జరిగే మాదిగల గర్జన సభకు మాదిగలు భారీ సంఖ్యలో తరలి రావాలన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాణాల అబ్రహం, ఏర్పుల చిన్నిమాదిగ, గంధం యాదగిరి, కంభంపాటి శ్రీను, గంధం పాండు, రంగయ్య, బాబురావు, శ్రావణ్, విజయభాస్కర్, ముక్కంటి, వెంకటనారాయణ ఉన్నారు.



కోదాడలో ర్యాలీ నిర్వహిస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

గ్రామీణ క్రీడల్లో కబడ్డీదే అగ్రస్థానం



హుజూర్‌నగర్ : రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అడహక్ కమిటీ సభ్యులతో నూతన కమిటీ



గరిడేపల్లి : నరేష్‌గౌడ్‌ను అభినందిస్తున్న గ్రామస్తులు

హుజూర్‌నగర్ : గ్రామీణ క్రీడల్లో కబడ్డీ క్రీడా అగ్రస్థానంలో ఉంటుందని రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అడహక్ కమిటీ సభ్యులు భూలోకరావు, కర్తయ్య, మహబూబ్ జానీ, మధు అన్నారు. బుధవారం కబడ్డీ అసోసియేషన్ హుజూర్‌నగర్ మండల కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో త్వరలో హుజూర్‌నగర్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు కాబోతుందని అన్నారు. కాగా, ఎన్నికల్లో హుజూర్‌నగర్ మండల అధ్యక్షుడిగా అల్లం ప్రభాకర్‌రెడ్డి, గౌర వ అధ్యక్షుడిగా మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, సెక్రటరీగా రమేష్ బాబు, జాయింట్ సెక్రటరీలుగా పి.క్రాంతికుమార్, ఎంఏ గఫార్, కోశాధికారిగా గువ్వల వీరయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వినోద్, నాగరాజు సీహెచ్.మహేష్, ఆవుల నాగరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్రీడాకారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా నరేష్‌గౌడ్

గరిడేపల్లి : కబడ్డీ అసోసియేషన్ గరిడేపల్లి మండల అధ్యక్షుడిగా మండలంలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన గుండు సతీష్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా కుక్కడపు లక్ష్మయ్య ఎన్నికయ్యారు. కబడ్డీ అసోసియేషన్ అడహక్ కమిటీ చైర్మన్ రామినేని భూలోకరావు, కన్వీనర్ కర్తయ్య సమక్షంలో బుధవారం గరిడేపల్లిలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరేష్, లక్ష్మయ్య మాట్లాడుతూ జిల్లాలో కబడ్డీ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షుడిని పులువురు అభినందించారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు



తిరుప్పావై పఠిస్తున్న భక్తులు

హుజూర్‌నగర్ : ధనుర్మాసం సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమాచార్యులు పాశుర పఠనం గావించి భక్తులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. భక్తులు తిరుప్పావై పఠించారు. నీరాజన మంత్ర పుష్పం అనంతరం తీర్థ ప్రసాదాల గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండా సుశీల, వైవీ రామారావు, మాధవి, పద్మ, విజయ, శారద, ఉమా, ఎస్వీ రాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ మృతి తీరని లోటు

గరిడేపల్లి : మండలంలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ లింగబోయిన రామకృష్ణ(60) అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆయన మృతదేహాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎంతో లయన్స్ క్లబ్ సభ్యులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామకృష్ణ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారని ఆయన మృతి మండల రాజకీయ నాయకులకు తీరని లోటని పలువురు నాయకులు అన్నారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, సీపీఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, సీపీఎం కార్యదర్శి ఎస్‌కె యాకూబ్, బాదె నర్సయ్య, పిడమర్తి అంజి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, కడియం వెంకట్‌రెడ్డి, రామ్‌సైదులు, రాపోలు నవీన్, ప్రసాద్, ఇసాక్, వీరయ్య, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షుడు రామస్వామి, సీతారాంరెడ్డి తదితరులు ఉన్నారు.



రామకృష్ణ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

మాలధారులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న దాతలు, నిర్వాహకులు

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు బుధవారం రాయపుడి శ్రీనివాస్, ఉమామహేశ్వర్, లక్ష్మీనారాయణ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, మాలధారులు ఉన్నారు.

దివ్యాంగుల కేంద్రంలో..



అన్నదానం చేస్తున్న రాంరెడ్డి దంపతులు

కోదాడరూరల్ : మండలంలోని అశోక్‌నగర్‌లో గల శనగల రాధాకృష్ణ మానసిక దివ్యాంగుల కేంద్రంలో కోదాడ పట్టణానికి చెందిన కేతిరెడ్డి రాంరెడ్డి– వరలక్ష్మి దంపతుల మనవడు సుక్రుత్‌ఆతార్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణకాంత్, నిహారిక తదితరులు ఉన్నారు.

'సేవ పేరుతో పాఠశాలలకు ఉపాధ్యాయుల గైర్హాజరు'

నేరేడుచర్ల : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సేవా కార్యక్రమాల పేరుతో పాఠశాలలకు గైర్హాజరు అవుతున్నారని నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అలక సరిత అన్నారు. బుధవారం నేరేడుచర్లలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ విషయంపై మండల విద్యాశాఖాధికారితో మాట్లాడగా సేవా కార్యక్రమాల పేరుతో పాఠశాలలకు డుమ్మా కొడుతున్న వారి గురించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని చెప్పినట్లు ఆమె తెలిపారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే



వేణుగోపాలపురంలో సర్వే చేస్తున్న పంచాయితీ కార్యదర్శి విజయలక్ష్మి

నడిగూడెం : మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా సర్వే సిబ్బంది దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్నారు. నడిగూడెం మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు వచ్చిన 8784 దరఖాస్తులకు గాను ఇప్పటివరకు రెండు వేలకు పైగా పూర్తి చేసినట్లు, 20 మంది సిబ్బందితో సర్వే చేస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్‌డీ.ఇమామ్ తెలిపారు. ఈ నెలాఖరులోగా సర్వే పూర్తవుతుందని పేర్కొన్నారు.

దేశంలో సీపీఐది ఘనమైన చరిత్ర

భానుపురి (సూర్యాపేట) : భారతదేశంలో సీపీఐ పార్టీకి ఘనమైన చరిత్ర ఉందని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో దంతాల రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన పట్టణ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆనాటి నుంచి నేటి వరకు ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ఘనత పార్టీకి ఉందన్నారు. ఈనెల 26నాటికి పార్టీ పుట్టి 100సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ బహిరంగ సభకు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యవర్గ సభ్యులు దోరెపల్లి శంకర్, చామల అశోక్ కుమార్, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, జి.రాజారామ్, పట్టణ కౌన్సిల్ సభ్యులు ఎండీ పాషా, పెంద్ర కృష్ణ, ఏడెల్లి శ్రీకాంత్, వాడపల్లి వెంకన్న, వాడపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.